# కడప-అన్నమయ్య
# వార్త
తెలుగు వారి జాతీయ దినపత్రిక
మంగళవారం 14 జూలై 2026



## గంగమ్మకు హుండీద్వారా రూ. 1.25కోట్ల ఆదాయం



**బోయకొండ(చౌడేపల్లి), జూలై 13 ప్రభాతవార్త**

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా రూ. 1,25,45,420లు ఆదాయంగా సమకూరినట్లు ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. కొండపై దర్మంటరీ భవనంలోని పరకామణిలో 54రోజులకు గాను నిర్వహించిన హుండీ లెక్కింపు లో నగదుతోపాటు 43.950 గ్రాముల బంగారం, 550.100వెండిని భక్తులు కానుకలుగా వేశారన్నారు. వీటితోపాటు 6దేశాలకు చెందిన కరెన్సీ నోట్లు వేసినట్లు తెలిపారు. అన్నదాన, రణభేరీ ఆలయాల్లో ఏర్పాటు చేసిన హుండీల ద్వారా రూ. 22,176లు, 96,241లు ఆదాయంగా సమకూరిందన్నారు. అన్నమయ్య జిల్లా దేవాదాయశాఖాధికారి విశ్వనాథ్, ఆలయ అధికార, అర్చక, పోలీసు సిబ్బంది, సేవక్‌లు పాల్గొన్నారు.

## 18న మదనపల్లెకు రానున్న ముఖ్యమంత్రి



**మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లెకు ఈనెల 18న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రానున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అధికారులు ఏర్పాట్లుకు సన్నద్ధం అవుతున్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి జిల్లా అధికారులతో సమీక్షించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి పర్యటనలో వేంపల్లి సమీపంలోని వెంకటమ్మ, కదిరమ్మచెరువుల వద్ద జలహారతులు, మదనపల్లెలో రాయలసీమ రైతులకు హార్టికల్చర్‌కు సంబంధించి హబ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఇక్కడే శ్రీకారం చుట్టనున్నారు. హార్టికల్చర్ హబ్‌కు గానూ రూ.లక్ష కోట్లతో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి పర్యటనకు సంబందించి రెండు రోజుల్లో అధికారికంగా ఖరారయ్యే అవకాశం ఉంది.

## తిరుపతిలో మంత్రుల ఎదుటే

# తన్నుకొన్న తెలుగుతమ్ముళ్ళు

### తంబళ్ళపల్లె, పుంగనూరు ఇన్‌చార్జ్‌ల నియామకంపై రచ్చ..రచ్చ

### టిడిపి సమావేశంలో నెలకొన్న ఉద్రిక్తతత

### రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కి గాయాలు

### జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జోక్యంతో సద్దుమణిగిన తమ్ముళ్ళు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జనార్ధన్‌రెడ్డి





**మదనపల్లె, చౌడేపల్లి, జులై 13 ప్రభాతవార్త :**

రాష్ట్ర మంత్రుల ఎదుటే తెలుగుతమ్ముళ్ళు బాహాబాహీకి దిగడంతో మంత్రులు ఆశ్చర్యపోయారు. ఇరువర్గాల మధ్య చోటు చేసుకొన్న రాజకీయ పరిణామాలతో సాక్షాత్తు మంత్రుల ఎదుటే తన్నుకోవడం జరిగింది. పోలీసులు రంగప్రవేశం చేసినా ప్రయోజనం లేకపోయింది. అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి జోక్యం చేసుకొని సర్ది చెప్పడంతో తెలుగుతమ్ముళ్ళు శాంతించారు. తంబళ్ళపల్లె, పుంగనూరు నియోజకవర్గాల ఇన్‌చార్జ్ నాయకులు నియామకాలకు సంబంధించి సోమవారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్‌లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, పార్లమెంటరీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్‌బాబు, జొనల్ కోఆర్డినేటర్ సత్య, కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్‌ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు నియోజకవర్గాల్లోని బూతుకమిటీ, గ్రామ కమిటీ సభ్యులు, మండల కన్వీనర్లు, మాజీ మండల స్థాయి ప్రజాప్రతినిధులతో అభిప్రాయాల సేకరణ కోసం సమావేశం నిర్వహించారు. తొలుత తంబళ్ళపల్లె నియోజకవర్గంకు సంబంధించి సమావేశానికి ఆహ్వానించగా జయచంద్రారెడ్డి వర్గానికి సంబంధించి కొందరు నాయకులు తమకు తిరుపతిలో జరిగే సమావేశానికి సంబంధించి ఆహ్వానం అందలేదని మంత్రుల ఎదుటే గొడవకు దిగారు. అక్కడ ఉన్న నాయకులు సర్ది చెప్పినా ప్రయోజనం లేకపోవడంతో జి.శంకర్ వర్గీయులపై ఘర్షణకు దిగారు. ఇరువర్గాల మధ్య పెద్ద ఎత్తున వాదోపవాదాలు చోటు చేసుకోవడంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. తంబళ్లపల్లె నియోజకవర్గంకు సంబంధించి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్‌కు ఇవ్వాలని నియోజకవర్గంకు చెందిన పలువురు మంత్రుల దృష్టికి తెచ్చారు. మరి కొందరు దాసరపల్లె జయచంద్రారెడ్డికి ఇవ్వాలంటూ మంత్రులకు విన్నవించడం జరిగింది. ఈ నియోజకవర్గం సమావేశం ముగిసేలోపే పుంగనూరు నియోజకవర్గంకు సంబంధించి చల్లా బాబు ఇన్‌చార్జ్ పదవిని తొలగించి మధుసూదన్‌నాయుడుకు ఇన్‌చార్జ్ పదవి ఇవ్వాలని అయన అనుచర వర్గం గట్టిగా మంత్రుల దృష్టికి తెచ్చారు. దీంతో చల్లాబాబు, మదుసూదన్‌నాయుడు వర్గీయుల మధ్య పెద్దఎత్తున ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరువర్గాల వారు మంత్రుల ఎదుటే ఘర్షణలకు దిగడంతో హోటల్ వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఒకరికొకరు భౌతిక దాడులకు దిగడంతో పలువురు రక్తగాయాలకు గురికావడం జరిగింది. ఎట్టకేలకు మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి రంగ ప్రవేశం చేసి ఇరువురికి గట్టిగా సర్ది చెప్పడంతో శాంతించారు. పార్టీ నియమాలను ఉల్లంఘిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని మంత్రి గట్టిగా హెచ్చరించడంత వారు శాంతించారు. ఏది ఏమైనా మంత్రుల ఎదుటే తెలుగుతమ్ముళ్ళు తన్నుకోవడం పార్టీలో ఎలాంటి క్రమశిక్షణ ఉందో అర్థం అవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని పదేపదే చెబుతున్నా తెలుగుతమ్ముళ్ళులో మాత్రం ఏ మాత్రం క్రమశిక్షణ లేకపోవడం ఆశ్చర్యానికి గురి ..మిగతా 2పేజీలో

## సీతారాముల గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**సంబేపల్లి జూలై 13 ప్రభాతవార్త :**

దేవాలయాలు గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని రెడ్డివారి పల్లి గ్రామం నడిమి రాజు గారి పల్లెలో సీతారాముల గుడి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. నడిమి రాజు గారి పల్లెలో నూతన సీతారాముల ఆలయం నిర్మాణానికి శ్రీవాణి ట్రస్టు ద్వారా 20 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామాలలో ఆలయాల నిర్మాణం గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలకు ఆధ్యాత్మికతకు ఆలయాలు ఎంత దోహదపడతాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేలాది ఆలయాలకు కోట్ల రూపాయలు నిధులు దేవాదాయ శాఖ,శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ కందూరి నాగేశ్వర నాయుడు సింగిల్ విండో అధ్యక్షుడు కోటిరెడ్డి,శివప్రసాద్ రెడ్డి మండల టిడిపి అధ్యక్షులు నారా ప్రభాకర్ నాయుడు టిడిపి నాయకులు మల్లు విష్ణువర్ధన్ రెడ్డి,నాగార్జున నాయుడు, లక్ష్మయ్య నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, నూరు ఎకరాల రంగారెడ్డి, రాజారెడ్డి,బయరెడ్డి, ప్రతాప్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి చేస్తాం

### ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు జూలై 13 ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలానికి కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మండల విద్యాశాఖ అధికారి బి. వెంకటరమణ నాయక్, కె.వి. పల్లి మండల ఎంఈఓ వై. వెంకటరమణ సోమవారం ఎమ్మెల్యే కిషోర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, బోధనా ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు. ఇరువురు ఎంఈఓలు మాట్లాడుతూ ఎమ్మెల్యే గారి నాయకత్వంలో గుర్రంకొండ, కె.వి. పల్లి మండలాల్లో విద్యాభివృద్ధికి మా వంతు కృషి చేస్తాం. ప్రభుత్వ పాఠశా లల్లో 100శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాల అమలు, ఉపాధ్యాయుల కొరత, పాఠశాలల సమస్యలపై ఎమ్మెల్యే వారితో చర్చించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వేపుల బైలు గ్రామం జంగంపల్లి పాఠశాల హెచ్‌ఎం గంగాధర్ పీలేరు మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీకర పర్వతాల మల్లి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం చేస్తాం

### ఇచ్చిన హామీలను అమలు చేస్తాం: జిల్లా కలెక్టర్



**జమ్మలమడుగు, జులై 13, ప్రభాతవార్త:**

మైలవరం మండలంలోని దుగ్గనపల్లి మూలమ్మ ఆలయం సమీపంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి, గ్రామస్థులతో సమావేశమై దాల్మియా సిమెంటు ప్లాంట్ కారణంగా ఎదురవుతున్న సమస్యలపై వినతులు స్వీకరించారు. దుగ్గనపల్లి, పెదకొమెర్ల, చిన్నకొమెర్ల, నవాబుపేట గ్రామాల ప్రజలు ప్లాంట్ వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. దాల్మియా ప్లాంట్‌కు భూములు ఇచ్చిన కుటుంబాలకు ఉదోనయగాలు కల్పించినప్పటికీ 12 సంవత్సరాలు గడిచినా శాశ్వత ఉద్యోగులుగా గుర్తించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేసి ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని కోరారు. కాలుష్య ప్రభావంతో అనారోగ్యానికి గురైన గ్రామస్థులకు ప్రభుత్వం తరుపున అవసరమైన వైద్య సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ 2025 మార్చి 27న ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా ఇచ్చిన హామీలను తప్పకుండా లము చేస్తామని స్పష్టం చేశారు. ఈనెల 15న మైలవరం మండలంలో మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా జరగనున్న భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ గ్రామస్థుల సమక్షంలో ఇచ్చిన హామీలన్నింటినీ సంబంధిత శాఖలతో సమన్వయం చేసి దశల వారీగా అమలు చేస్తామని ప్రజలకు న్యాయం జరిగేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.

## పెండ్లూరులో సోలార్ కంపెనీ ప్రతినిధులపై దాడి

### భూములు కోల్పోయిన రైతులకే ఉద్యోగాలు ఇవ్వాలని కంపెనీ నిర్ణయం
### టీడీపీ నేతల అనుచరులే దాడికి పాల్పడ్డారని వైసీపీ ఆరోపణ
### పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి చేయాలని వైకాపా నాయకులు విజ్ఞప్తి




**పులివెందుల, జూలై 13 ప్రభాత వార్త :**

నియోజక వర్గ పరిధిలోనివేముల మండలం పెండ్లూరు గ్రామంలో సోలార్ కంపెనీ ప్రతినిధులపై జరిగినట్లు ఆరోపిస్తున్న దాడి ఘటనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ బయపు రెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి భర్త నారాయణ, పేరం గంగిరెడ్డి లు మాట్లాడుతూ వేముల మండలం పెండ్లూరు గ్రామంలో కేఆర్ఎస్కేఆర్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 98 ఎకరాల భూము లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులైన రైతుల నుంచి కొనుగోలు చేసి సోలార్ ప్లాంట్ నిర్మాణం చేపట్టిందని తెలిపారు. భూములు కోల్పో యిన రైతులకు పరిహారం, అర్హత ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తామని కంపెనీ యాజమాన్యం రైతులతో ఒప్పందం చేసుకుందని, ఆ హామీకి కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి కూడా మద్దతు తెలిపారని పేర్కొన్నారు.అయితే, తెలుగు దేశం పార్టీ నేత బీటెక్ రవి అనుచరులు కమిషన్లు ఇవ్వాలని, తాము సూచించిన వారికి మాత్రమే ఉద్యోగాలు ఇవ్వాలని కంపెనీ ప్రతినిధులను బెదిరించారని ఆరోపించారు. కంపెనీ మాత్రం భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకే ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేయడంతో, శనివారం మధ్యాహ్నం పెండ్లూరు గ్రామ సమీపంలో కంపెనీ ప్రతిని ధులు కృష్ణ, సంజీవ్‌లపై దాడి చేసి గాయపరచడంతో పాటు వారి కారును ధ్వంసం చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం ఉన్నప్పటికీ కేసు నమోదు చేయకుండా ఇరువర్గాల మధ్య రాజీ కుదర్చే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ నాయకులు విమర్శించారు. దాడికి గురైన కంపెనీ ప్రతినిధులు కేసు నమోదు చేయాలని పలుమార్లు పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు.టీడీపీ అనుచ రులు చేసినట్లు ఆరోపిస్తున్న ఈ దాడిని పెండ్లూరు గ్రామస్థులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారని పేర్కొన్నారు. పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, భూములు కోల్పోయిన రైతులకు హామీ మేరకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతుల తరఫున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించా రు.ఈ సమావేశంలో వైసీపీ నాయకులు రవిశంకర్ రెడ్డి, సహదేవ రెడ్డి, జయసింహా రెడ్డి, శ్రీనివాస రెడ్డి, సుదర్శన రెడ్డి, కృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ టిడిపి ఇంచార్జ్‌గా సూర్యనారాయణరెడ్డి నియామకం

### సూర్యనారాయణ రెడ్డిని ఘనంగా సత్కరించిన జీవీ సుబ్బారెడ్డి



**బద్వేల్ అర్బన్ జూలై 13 ప్రభాతవార్త :**

బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నూతన రథసారథి, ఇంచార్జ్ గా నియమితులైన సూర్యనారాయణరెడ్డికి శుభాకాంక్షలు, అభినందనల ప్రవాహం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బోవిళ్ళవారిపల్లి, చెన్నంపల్లి, తొట్టిగారిపల్లి, కొమ్మరికొట్టాలు గ్రామాలకు చెందిన ముఖ్య కార్యకర్తలతో కలిసి టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ జీవీ సుబ్బారెడ్డి నూతన ఇంచార్జ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువా కప్పి, పూలమాలలతో ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన ఇంచార్జ్ సూర్యనారాయణరెడ్డి తో కలిసి జీ,వీ సుబ్బారెడ్డి మరియు కార్యకర్తలు బద్వేల్ పట్టణంలో ఉన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్ ) అలాగే మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిజివేముల వీరారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ..."బద్వేల్ నియోజకవర్గంలో సూర్యనారాయణరెడ్డి ప్రజలకు, పార్టీకి చేసిన నిరంతర సేవలను గుర్తించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్ ఇంచార్జ్ మంత్రి మరియు పలువురు నాయకులు ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించడం అత్యంత సంతోషకరమన్నారు. ఇది బద్వేల్ టిడిపి శ్రేణుల్లో ఒక కొత్త ఉత్సాహాన్ని నింపింది."


**బద్వేల్‌పై పసుపు జెండా ఎగరవేస్తాం!**

సూర్యనారాయణరెడ్డి సమర్థవంతమైన నాయకత్వంలో, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ రాబోయే ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా తామంతా సైనికుల్లా పనిచేస్తామని జీ,వీ సుబ్బారెడ్డి ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బోవిళ్ళవారిపల్లి, చెన్నంపల్లి, తొట్టిగారిపల్లి, కొమ్మరికొట్టాలు గ్రామాలకు చెందిన పెద్ద సంఖ్యలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు

## చీకటిలో మైదుకూరు..

### వీధి దీపాల నిర్వహణపై తీవ్ర నిరక్ష్యం!

ప్రొద్దుటూరు రోడ్, బద్వేలు రోడ్, సెంటర్‌లో వెలగని లైట్లు - ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు



**మైదుకూరు, జులై 13, ప్రభాతవార్త:**

మైదుకూరు పురపాలక పరిధిలోని ప్రధాన రహదారులైన ప్రొద్దుటూరు రోడ్, బద్వేలు రోడ్, పట్టణ సెంటర్ ప్రాంతాల్లో వీధి దీపాల నిర్వహణ పూర్తిగా నిరక్ష్యాన్లికి గురైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో రహదారులు అంధకారంలో మునిగిపోయి ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన వీధి దీపాలు ప్రస్తుతం పనిచేయకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు పెరిగిందని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రయాణించే వారికి దారి సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో మైదుకూరుకు చెందిన బి.పి. ప్రతాప్ రెడ్డి స్పందిస్తూ, పురపాలక సిబ్బందికి వీధి దీపాల నిర్వహణ సాధ్యం కాకపోతే ఆ బాధ్యతను ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని సూచించారు. అది కూడా సాధ్యం కాకపోతే విధుల్లో నిరక్ష్యం వహిస్తున్న సంబంధిత పురపాలక సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే స్పందించి వీధి దీపాలను మరమ్మతు చేసి వెలిగేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను కోరారు.

## ప్రమాదాలు జరిగితేనే పట్టించుకుంటారా..!

**ఖాజీపేట, జులై 13 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని కమలాపురం బైపాస్ మలుపు వద్ద గత కొన్ని నెలలుగా పెద్ద గుంత ఏర్పడి వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది ఈ రోడ్డు వెంబడి నిత్యం కమలాపురం, చుట్టుపక్క పల్లెలకు వాహనాలు రద్దీగానే తిరుగుతుంటాయి టూవీలర్లు వాహనదారులకు రాత్రి సమయంలో ఆ గుంత కనపడక నిత్యం ఎవరో ఒకరు ప్రమాదాల బారిన పడుతూనే ఉన్నారు, కమలాపురం బైపాస్ మెయిన్ రోడ్డు కావడంతో అక్కడ పెద్ద పెద్ద ట్రక్కులు భారీ వాహనాలు వెళుతుండడంతో ఆ రోడ్డు చాలా గుంతలు పడి అద్వాన స్థితి నెలకొంది, వాహనాలు వెళుతున్నప్పుడు రోడ్డు సరిగా లేక వాహనాల వెంబటి వస్తున్న దుమ్ము ధూళితో నిత్యం చుట్టుపక్కల ఇళ్లలో వారు నరకయాతన పడుతున్నారు, కనుక సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి గుంతలను మరమ్మత్తులు చేసి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి మృతి



వార్త 4వ పేజీలో

## ఎలక్ట్రికల్ కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ నేతలు
ఏ సంక్షేమ పథకం అందడం లేదని ఆవేదన



వేంపల్లె, జూలై 13, (ప్రభాతవార్త):
ఎలక్ట్రికల్ కార్మికుల సంక్షేమానికి భరోసా కల్పిస్తూ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా ప్రభుత్వం ఆదుకోవాలని ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరిరావు, ఉపాధ్యక్షుడు పాలోరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అసోసియేషన్ సమావేశంలో వారు మాట్లాడారు. ఎలక్ట్రికల్ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వీరికి అండగా నిలిచేటందుకు ఇచ్ఛాపురం నుండి అనంతపురం వరకు సభ్యత్వ నమోదు సమగ్ర చైతన్య యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా సమగ్ర చైతన్య యాత్ర సోమవారం వేంపల్లె వరకు విజయవంతంగా చేరుకుందన్నారు. ఈ సమగ్ర చైతన్య యాత్ర ద్వారా ఎలక్ట్రికల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సమిష్టి కృషితో ఈ కార్యసాధన సాధ్యపడుతుందని, కావున ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉండాలని కోరారు. త్వరలోనే బహిరంగ సభ ఏర్పాటు చేసి, తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎలక్ట్రికల్ కార్మికులకు అందడం లేదన్నారు. తమని విస్మరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా ఉపాధ్యక్షుడు సుబహాన్, వేంపల్లె మండల గౌరవ అధ్యక్షుడు అబ్దుల్ హకీం, అధ్యక్షుడు మునికుమార్, ప్రధాన కార్యదర్శి యస్దాన్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో వాతావరణ సమతుల్యత సాధ్యం

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బోరెడ్డి నివేష్



వేంపలె, జూలై 13, ప్రభాతవార్త:
మొక్కల పెంపకంతో వాతావరణ సమతుల్యత సాధ్యమని రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బోరెడ్డి నివేష్ వెల్లడించారు. నోయిడా ప్రాంతానికి సంబంధించి ఓ యూట్యూబ్ వీడియో చూసి తద్వారా స్ఫూర్తితో వేంపల్లె పాపాగ్నినది ఒడ్డున వెలిసిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి ఎద్దులకొండపై, శ్రీదుర్గా గవిమల్లేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి దేవస్థానం ఇలా పలు దేవాలయాల పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నివేష్, తన మిత్ర బృందం శ్రీకారం చుట్టారు. చెట్లు లేని ప్రాంతాల్లో...చెట్లు ఉన్న ప్రాంతాల్లో దాదాపు 10 డిగ్రీల ఉష్ణోగ్రత వ్యత్యాసాన్ని గ్రహించినట్లు బోరెడ్డి నివేష్ వెల్లడించారు. వాతావరణ సమతుల్యతకు, పరిరక్షణకు చెట్లు ఎంత అవసరమో, ఆ మరుక్షణమే కనీసం రోజుకు ఒక మొక్కని నాటి, క్రమం తప్పకుండా నీరు పోసి వీటి పరిరక్షణకు పాటుపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు తన మిత్ర బృందంతో కలిసి దాదాపు 80 మొక్కలు నాటినట్లు వివరించారు. అలాగే మంచి వాతావరణం ఏర్పాటుకు నివేష్, తన మిత్ర బృందం కలిసి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోందని దేవస్థానం ప్రధాన అర్చకుడు హరిప్రవీణ్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు దేశం పురుషోత్తం, సాకత్, భావేష్, దేవ హర్షన్, ధరణిధర్, సాయి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి (యానాదులు) బయన్నకు ఏఎంసీ డైరెక్టర్ పదవి

హర్షం వ్యక్తం చేసిన కుటుంబాలు



సిద్దవటం జులై 13 ప్రభాతవార్త
నిరుపేద కుటుంబాలకు గుర్తించి అట్టడుగు ఎస్టి యానాదుల సామాజిక వర్గాల ప్రజలను గుర్తించి పదవులు అంటే ఏమిటో తెలియని కుటుంబాలకు ఏఎంసి డైరెక్టర్ పదవి ఇవ్వడంపై వారి కుటుంబాలలో చెప్పలేని ఆనందం మొదలైంది గ్రామస్థాయి నుండి జనసేన జెండా రెపరెపలాడాలంటూ అధినాయకుడు పవన్ కళ్యాణ్ సూచించిన మార్గమే ఇందుకు నిదర్శనం అని చెప్పకనే చెప్పవచ్చు మండల కేంద్రమైన సిద్ధవటం లోని చెంచులక్ష్మి కాలనీలో నివాసమున్న ఎస్టి యానాదుల సామాజిక వర్గానికి జనసేన అండతో వ్యవసాయ మార్కెట్ కమిటీలో డైరెక్టర్ పదవి బయన్న అనే యువకునికి రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ సహకారంతో పదవి లభించడంపై ఎస్టి కాలనీ గృహ నివాసులు ఆనందమైపోయారు. ఈ సందర్భంగా సోమవారం ఆ ప్రాంత వాసులు మాట్లాడుతూ పదవులు అంటే ఏమిటో మాకు తెలియదు అంటూ అట్టడుగు నిరుపేదల కుటుంబాలకు వ్యవసాయ మార్కెట్ కమిటీలో చోటు లభించి మమ్మల్ని గుర్తించడం పట్ల జనసేన పార్టీ మమ్మల్ని గుర్తించిందని తెలిపారు మా నిరుపేద కుటుంబాలకు పదవి రావడంపై రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ కు మా కుటుంబాలు ఎప్పటికీ రుణపడి ఉంటాయని ఆయన వెంటే మా కుటుంబాలు ఉంటాయని కుండ బద్దలు కొట్టారు మాకు అన్ని విధాలుగా ఆర్థికంగా ఆదుకుంటూ ఎన్నో శుభ కార్యక్రమాలకు మాకు అండగా నిలబడి ఆదుకున్న అతని వెంటే మా కుటుంబాలు ఉంటాయని తెలుపుతూ సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మహబూబ్ బాషా కాలనీ గృహనివాసులు పాల్గొన్నారు

## రాజంపేట టాక్సీ స్టాండ్ సమస్య పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



కడప కలెక్టరేటులో పీజీఆర్ఎస్ లో సమస్య వినిపిస్తున్న సాయి లోకేష్

రాజంపేట జూలై 13 ప్రభాతవార్త:
రాజంపేట టాక్సీ స్టాండ్ సమస్య పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూ రిని కలిసి విజ్ఞప్తి చేశారు. సోమవారం పీజీఆర్ఎస్ లో కలెక్టర్ ను కలిసి చర్చించారు. రాజంపేట టాక్సీ ఓనర్స్ అసోసియేషన్ తరఫున రాజంపేటలోని ప్రస్తుత టాక్సీ స్టాండ్‌ను ఖాళీ చేయించే ప్రతిపాదనను నిలిపివేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. 2006 సంవత్సరం నుండి అప్పటి జిల్లా యంత్రాంగం కేటాయించిన ఈ స్థలంలో రాజంపేట టాక్సీ స్టాండ్ కొనసాగుతోంది. ఈ టాక్సీ స్టాండ్ ద్వారా సుమారు 250 కుటుంబాలు తమ జీవనోపాధిని పొందుతున్నాయి. అంతేకాకుండా, రాజంపేట ప్రజలకు అత్యవసర ప్రజా రవాణా సేవలను అందిస్తూ కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం రాజంపేట మున్సిపల్ అధికారులు వాణిజ్య దుకాణాల నిర్మాణం కోసం టాక్సీ స్టాండ్‌ను ఖాళీ చేయాలని ఆదేశించడం వల్ల వందలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడటమే కాకుండా, ప్రజలకు కూడా తీవ్ర అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ సమస్యను సానుకూలంగా విని, తగిన విధంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

## తంబళ్లపల్లెలో అక్రమ లేఔట్లపై కొరడా ఝులిపిస్తాం : డీఎల్పీఓ నాగరాజు

తంబళ్లపల్లె జూలై 13 (ప్రభాతవార్త) :
తంబళ్లపల్లె లోని పంచాయతీరాజ్ చట్ట ఉల్లంఘన జరిగిన కొరడా ఝులిపిస్తామని డి ఎల్ పి ఓ నాగరాజు హెచ్చరించారు. తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో గత కొన్నేళ్లుగా అక్రమ లేఔట్ లు వెలిసినట్లు జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదు మేరకు సోమవారం డిఎల్పిఓ నాగరాజు ఎంపీడీవో కార్యాలయంలో తంబళ్లపల్లె పంచాయతీ అధికారులతో సమావేశం జరిపి లేఔట్ల సమస్య పై ఆరా తీశారు. అనంతరం ఆయన ఎంపీడీవో ఉషారాణి, డిప్యూటీ ఎంపీడీవోలు ఎం వి ప్రసాద్, మారుతి కుమార్, కార్యదర్శి శ్రీనివాసరావు, పంచాయతీ అధికారుల తో కలిసి లేఅవుట్లోవ్వర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపాదిత లేఔట్ లో ఆట స్థలానికి, పార్కు, విద్యా సంస్థ ఏదైనా ఇతర ప్రజా ప్రయోజనానికి మొత్తం విస్తీర్ణంలో 10 శాతం గ్రామ పంచాయతీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయలేదని గుర్తించారు. పాత జడ్పీ హైస్కూల్ వెనుక భాగంలో వేసిన 11.30 ఎకరాల భూమికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం అభివృద్ధి నియమ నిబంధనలలో అతిక్రమణ జరిగిందని తెలిపారు. ఈ లేఔట్ కి సంబంధించి వెంటనే రెవెన్యూ అధికారుల నుండి రికార్డులు సేకరించి పంచాయతీ రాజ్ చట్టం అనుగుణంగా 10 శాతం భూమి పంచాయతీ కి చెందాల్సి ఉందని వెంటనే ఆ ప్రక్రియ పూర్తి చేయడానికి అధికారులు చొరవ చూపాలని మండల పరిషత్ అధికారులు, కార్యదర్శిని ఆదేశించారు. ఆయన వెంట టిడిపి నాయకుడు కొండ్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తోపాటు మండల సర్వేయర్ నాగరాజు, వీఆర్ఓ నాగరాజు, వీఆర్వ ప్రసాద్, పద్మావతి, భాస్కర్ ప్రజలు పాల్గొన్నారు.



# తన్నుకొన్న తెలుగుతమ్ముళ్ళు

మొదటి పేజీ తరువాయి

అవుతోంది. రెండు నియోజకవర్గాలకు సంబంధించి అభిప్రాయ సేకరణ తీసుకొన్న మంత్రులు ఇన్‌చార్జ్ నాయకులకు సంబంధించి అధిష్టానంకు నివేధిక సమర్పించనున్నట్లు తెలిసిందే. తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్ వేదికగా జరిగిన పుంగ నూరు నియోజకవర్గస్థాయి తెలుగుదేశం పార్టీ నాయకుల సమా వేశం తీవ్ర రసాభాసగా మారింది. అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అదే విధంగా చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు వంటి వారి సారథ్యంలో సమావేశం జరిగింది నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మార్పు మండలాల స్థాయిలో నాయకత్వాల ప్రక్షాళనపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశం కాస్తా, ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారితీసి రణరంగాన్ని తలపించింది. నాయకుల మధ్య విభేదాలు భౌతిక దాడుల వరకు వెళ్లడంతో హోటల్ ప్రాంగణంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ సమావేశానికి పుంగనూరు నుంచి మధుసూదన్ నాయుడు ఎస్.కె వెంకటరమణారెడ్డి, పతిరాజు లాంటివారు హాజరయ్యారు సమావేశం జరుగుతున్న సమయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మార్పు విషయమై స్థానిక నేతల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగినట్లుగా తెలిసింది ఈ క్రమంలో మధుసూదన్ నాయుడు అనుచరుడైన రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ముల్లంగి వెంకటరమణ, చల్లా బాబు అనుచరుడైన కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణల మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరిగినట్లుగా అర్థమవుతుంది అది కాస్తా ముదిరి పరస్పర దాడులకు దారితీ సింది. ఆవేశానికి లోనైన ఉయ్యాల రమణ, ముల్లంగి వెంకటరమణపై అక్కడే ఉన్న ఫ్లవర్వాస్‌తో దాడి చేశాడు ఈ దాడిలో ముల్లంగి వెంకటరమణ తలపై బలమైన గాయం కావడంతో పెద్ద ఎత్తున రక్తం స్రవించింది. ఒళ్లంతా రక్తసి క్తమవ్వడంతో ఆయన అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోయారు. సహచర నా యకులు వెంటనే స్పందించి, స్పృహ కోల్పోయిన వెంకటరమణను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు అత్య వసర విభాగంలో చికిత్స అందుతోంది. హోటల్లో జరిగిన ఈ ఘర్షణ సమా చారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థి తిని అదుపులోకి తెచ్చారు. సొంత పార్టీకి చెందిన ఇరు వర్గాల నేతలు ఇలా బహిరంగంగా దాడులకు దిగడం, నియోజకవర్గ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది. అయితే గత రెండు సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేసిన వారం దరూ ఎంతో ఆశగా ఏదో పదవి ఇస్తారని ఆశించారని ఈరోజు జరిగే సమా వేశంలో తమ గోడు వెళ్ళగక్కాలని వస్తే పరిస్థితి తారు మారు అయిందని కొం దరు నాయకులు అనుకోవడం వినిపించింది ఎన్నికలకు ముందు వైసిపి పాల నలో కేసులు ఎదుర్కొన్న తమకు అధిష్టానం మంచి చేస్తుందని వస్తే ఈ విధం గా అబాసకు పాలు కావడం తమను కలచి వేస్తోందని నాయకులు బహిరంగంగానే అన్నారు

**పుంగనూరు ఘర్షణపై తీవ్రంగా పరిగణించిన టీడీపీ అధిష్టానం: నివేదిక కోరిన చంద్రబాబు**



తిరుపతి ప్రైవేట్ హోటల్‌లో పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమావేశంలో జరిగిన ఘర్షణ భౌతిక దాడి ఉదంతంపై పార్టీ అధిష్టానం తీవ్రం గా స్పందించినట్లు తెలిసింది క్రమశిక్షణ తప్పితే ఎంతటి వారినైనా సహించేది లేదని పార్టీ అధినాయకత్వం స్పష్టం చేసిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సొంత పార్టీ నాయకుల మధ్య జరిగిన ఈ ఘర్షణ వల్ల పార్టీ ప్రతిష్టకు భంగం వాటిల్లిందని అధిష్టానం సీరియస్ ఉన్నట్లు ఉంది పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మార్పు వంటి అంతర్గత విషయాలను కూర్చొని మాట్లాడుకోవాలే తప్ప, ఇలా బహిరంగంగా దాడులకు దిగడం క్రమశిక్షణా రాహిత్యమేనని తేల్చి చెప్పినట్లు ఆ వర్గం తెలిపింది ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి పూర్తి స్థాయి నివేదికను సమర్పించాలని చిత్తూరు జిల్లా పార్టీ కమిటీని మరియు రీజినల్ ఇన్‌ఛార్జ్‌లను అధిష్టానం ఆదేశించి నట్లుగా పార్టీ వర్గాలు తెలిపాయి

**దాడికి అసలు కారణం ఏమిటి? గొడవను ఎవరు మొదలుపెట్టారు?**
**ఈ దాడి వెనుక ఎవరెవరి ప్రమేయం ఉంది?**
**అనే కోణాల్లో వివరాలను సేకరిస్తున్నారు.**
**కఠిన చర్యలకు హెచ్చరిక**

బాధిత నేత ముల్లంగి వెంకటరమణ ఆరోగ్య పరిస్థితిని పార్టీ స్థానిక నాయకుల ద్వారా అడిగి తెలుసుకున్న అధిష్టానం, ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని సూచించింది. నివేదిక అందిన వెంటనే దాడికి పాల్పడిన ఉయ్యాల రమణతో పాటు, ఈ గొడవకు కారకులైన వారిపై సస్పెన్షన్ లేదా షోకాజ్ నోటీసులు జారీ చేసే దిశగా పార్టీ క్రమశిక్షణా కమిటీ చర్యలకు సిద్ధమవుతోంది. పార్టీ నియమావళిని ఉల్లంఘిస్తే ఎంతటి పదవుల్లో ఉన్నా ఉపేక్షించే ప్రసక్తే లేదని అధిష్టానం శ్రేణులకు గట్టి హెచ్చరికలు జారీ చేసినట్లుగా తెలుస్తోంది కాగా ఎన్నికలకు ముందు తాము పడ్డ కష్టం నష్టం వివరించి ఎంతోకొంత అధిష్టానం నుంచి శుభసంకేతాన్ని అందిపుచ్చుకోవాలని వచ్చిన నాయకులు కార్యకర్తలకు నేతల మధ్య ఘర్షణ నిరాశ మిగిల్చిందని అనుకోవడం వినిపించింది.

## రెచ్చగొట్టే పోస్టింగ్ పెడితే కఠినమైన చర్యలు

ఎస్సై హారిక




సిద్దవటం జులై 13 ప్రభాతవార్త
వాట్సాప్ సోషల్ మీడియా గ్రూపులో రెచ్చగొట్టే పోస్టింగులు అసభ్యకరమైన మెసేజ్లు వాట్సాప్ గ్రూపులో పెడితే కఠినమైన చర్యలు తప్పవని మండల ఎస్సై హారిక హెచ్చరించారు మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో సోమవారం మండల ఎస్సై హారిక మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వాట్సాప్ , సోషల్ మీడియా గ్రూపుల్లో అసభ్యకరమైనపోస్టింగ్లు రెచ్చగొట్టే మెసేజ్లు పెడుతున్నారని కొంతమంది గ్రూపులుగా విడిపోయి రెచ్చగొట్టే ప్రసంగాలు పెట్టడం చట్టరీత్యా నేరమని సిద్ధవటం మండల వాట్సాప్ గ్రూపులో రెచ్చగొట్టే ప్రసంగాలు అసభ్యకరమైన మెసేజ్లు పోస్టింగులు పెడితే చర్యలు తీసుకుంటామని కొన్ని వాట్సాప్ గ్రూప్ ల పై ఉన్నతాధికారులు ఆదేశాలతో నిఘ పెట్టామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించండి

లక్కిరెడ్డిపల్లి జూలై 13 ప్రభాత వార్త
సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరామయ్య పేర్కొన్నారు డెంగు వ్యతిరేక మాస ఉత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక మలేరియా కార్యాలయంలో హెల్త్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించి గ్రామాలలో సందర్శించి ప్రతిరోజు లార్వా పై సర్వే నిర్వహించి ఫార్మేట్ ప్రకారం జ్వర పీడతలను గుర్తించి వారికి వారి నుండి రక్త నమోనాలు సేకరించి రోగి పరిస్థితిని తెలుసుకొని ఆస్పత్రికి తరలించాలన్నారు జ్వరం వచ్చిన వారి నుంచి నమూనాలను శాంపిల్స్ సేకరించి పిహెచ్సి లోని ల్యాబ్ లకు పంపించాలన్నారు వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత కోర్సు వాడాలన్నారు అంతే కాకుండా గ్రామాలలో ఫ్రైడే ఫ్రైడే నిక్కచ్చిగా అమలు చేయాలని సూచించారు బాత్రూం మళ్లల్లో నిల్వ ఉన్న నీళ్లను తొలగించి తొట్లను ఆరబెట్టాలన్నారు ఎంత జాగ్రత్తలు పాటిస్తే దోమలు అంత దూరంగా ఉంటాయన్నారు అనంతరం ఓల్డ్ పెట్రోల్ బంకు వీధిలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు పల్లకి సేవ



రాయచోటి జులై 13 ప్రభాతవార్త
అన్నమయ్య జిల్లా రాయచోటి టౌన్ యందు వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు ప్రతి సోమవారం పల్లకి సేవ పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నందున స్థానిక భక్తులు కర్ణాటక రాష్ట్రం నుండి విచ్చేసిన భక్తులు ఈ పూజా కార్యక్రమం నందు పాల్గొన్నారు వారికి దేవస్థానం అర్చక స్వాములు అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారని దేవస్థానం చైర్మన్ తిరుమల మనోజ్ కుమార్ మరియు దేవస్థాన కార్యనిర్వాహన అధికారి డివి రమణారెడ్డి తెలియజేశారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడండి

జెడ్పిటిసి సత్యనారాయణ రెడ్డి




కాశినాయన, జూలై 14 ప్రభాతవార్త.
గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని సత్యనారాయణ రెడ్డి అన్నారు సోమవారం అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించారు ఈ సభకు కేతదిగ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పలు గ్రామాలలో నీటి సమస్య ఉందని పరిష్కరించాలని గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలన్నారు శీ|శి కార్యక్రమంలో ఓట్లు పోకుండా ప్రతి ఒక్కరు చూడాలని ఆయన అన్నారు ఎంపీడీవో సి రమాదేవి మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి సమస్య ఎవరి నేత్రము దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తారని మండల అభివృద్ధికి శ్రేయ శక్తుల సహకరిస్తానని ఆమెఅన్నారుమండల సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నారిశెట్టి సుప్రజ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరు చూడాలన్నారుకాశినాయన మండల సర్వసభ్య సమావేశం లో పాల్గొని రైతులకు , ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభిరుద్ధి పథకాల పైన మాట్లాడటం జరిగింది . ఈ సమావేశం లో గౌరవ ఎంపీపీ నల్లేరు పోలమ్మ మరియువివిధ శాఖల అధికారులు , లీశిగిది లు మీడియా సిబ్బంది, ప్రజల పాల్గొన్నారు.

## పిల్లలూ మత్తుపదార్థాల జోలికి వెళ్లొద్దు

డీఎస్పీ ఆర్ కృష్ణమోహన్




రాయచోటి జులై 13 ప్రభాతవార్త
అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో రాయచోటిలోని శ్రీ సాయి కళాశాలలో ఈగల్ సెల్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ యం.ఆర్. కృష్ణమోహన్ మాట్లాడుతూ: పిల్లలూ మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు అని పిల్లలకు ఆయన హితబోధ చేశారు. పిల్లలు మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని స్పష్టం చేశారు. డ్రగ్స్ నేరాలకు ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠిన శిక్షలుంటాయన్నారు. విద్యాసంస్థల రక్షణకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ అమలు చేస్తున్నామన్నారు. మత్తు పదార్థాల సమాచారం ఉంటే ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు తెలపాలని కోరుతూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సదస్సులో టౌన్ ఇన్‌స్పెక్టర్ చలపతి, ఎస్ఐలు అబ్దుల్ జహీర్, సుధాకర్ రెడ్డి, ఈగల్ టీమ్, శక్తి టీమ్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన నూతన ఇన్‌స్పెక్టర్లు



మదనపల్లెక్రైం, జూలై 13 ప్రభాతవార్త.
జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లిని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇద్దరు పోలీస్ ఇన్‌స్పెక్టర్లు (సీఐలు) మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాయచోటి ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఏ. చాంద్ బాషా, అలాగే జిల్లా సైబర్ క్రైమ్, సోషల్ మీడియా సీఐగా విధుల్లో చేరిన ఎన్. శేఖర్‌లు ఎస్పీని కలిసి బాధ్యతలు చేపట్టినట్లు నివేదించారు. ఈ సందర్భంగా ఇద్దరు అధికారులకు విధి నిర్వహణపై ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పలు కీలక సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు. రాయచోటి పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు కనుగొనాలని, వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ట్రాఫిక్ సీఐ చాంద్ బాషాను ఆదేశించారు. అదే విధంగా, ప్రస్తుత కాలంలో సవాలుగా మారిన సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సైబర్ క్రైమ్ సీఐ శేఖర్ కు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలు, వదంతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కట్టడి చేయాలని స్పష్టం చేశారు. బాధ్యతలు చేపట్టిన అధికారులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, అంకితభావంతో పనిచేసి పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని ఎస్పీ ఆకాంక్షించారు.

## సిద్దవటంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి

పిజిఆర్ఎస్‌లో కలెక్టర్ కోరిన సిద్దవటం జేఏసీ



సిద్దవటం జులై 13 ప్రభాతవార్త
మండలకేంద్రమైన సిద్దవటం ఎగువపేటలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని సిద్దవటం జేఏసీ ఆధ్వర్యంలో పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ ను కోరినట్లు జేఏసీ అధ్యక్షులు బండారు రాజగోపాలయ్య తెలిపారు. సిద్దవటంలో సోమవారం ఆయన మాట్లాడుతూ సిద్దవటం, కడప జిల్లాలోని అత్యంత పురాతన పట్టణమన్నారు. బ్రిటీష్ పాలనలో 5 సంవత్సరాలు జిల్లా కేంద్రముగాను, తరువాత రెవెన్యూ డివిజన్ గాను, తాలూక సమితి గాను, ఇప్పుడు మండల కేంద్రముగా ఉందన్నారు. సిద్దవటంలో ప్రయాణీకుల సౌకర్యార్థం ఎలాంటి బస్ స్టేషన్ లేకపోవడం వల్ల వర్షానికి, ఎండలకు ఇబ్బంది పడుతూ రోడ్డు చెంతనే నిలబడాల్సి వస్తుందన్నారు. సిద్దవటం మీదుగా వచ్చే , పోయే బస్సుల సమాచారము కూడ అందుబాటులో లేదన్నారు. అలాంటి పరిస్థితిలో శతాబ్దాల తరబడి సిద్దవటం మండలం నుంచి ప్రయాణాలు చేసే ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. సిద్దవటం మండల, గ్రామ ప్రజలు, చుట్టు ప్రక్కల వున్న ప్రజలు వారాంతములో (వీకెండ్స్) లో సిద్ధవటం కోటను, పెన్నానది సందర్శించడానికి వచ్చే అశేష ప్రజల సౌకర్యార్థం దాదాపు 40 సంవత్సరాలకు పైగా నిరుపయోగంగా వున్న పాత గవర్నమెంటు హాస్పిటల్ స్థానంలో బస్ షెల్టర్ ను ఏర్పాటు చేసి స్త్రీ, పురుషులకు వేర్వేరుగా మరుగుదొడ్లు (టాయిలెట్స్) ఏర్పాటుకు తగిన చర్యలను తీసుకోవాలని సిద్దవటం జేఏసీ ఫర్ సస్టయనబుల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ బండారు రాజగోపాలయ్య రిటైర్డ్ ఎంఈఓ నారాయణ రిటైర్డ్ పంచాయత్ రాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం ట్రెజరీ ఆఫీసర్ గాలి ఓబయ్య మల్లు వెంకటసుబ్బారెడ్డి బిజెపి ప్రధాన కార్యదర్శి కాకర్ల భాస్కర్ రెడ్డి జనసేన నాయకుడు కొట్టే రాజేష్ కు రిటైర్డ్ పంచాయతీ సెక్రెటరీ మోడెం మల్లికార్జున రెడ్డి బీసీ నాయకుడు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్ ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు రేపే చివరి గడువు

గాలివీడు, జూలై 13: ప్రభాత వార్త
ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సర్)లో భాగంగా మండలంలోని అర్హులైన ఓటర్లు తమ ఎన్యుమరేషన్ ఫారాలను రేపటిలోగా తప్పనిసరిగా పూర్తి చేసి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్‌కు అందజేయాలని ఎన్నికల అధికారులు సూచించారు. ఇప్పటివరకు ఫారాలు సమర్పించని వారు ఆలస్యం చేయకుండా తమ నిశిది (ఓటర్ ఐడీ) నంబర్ లేదా మొబైల్ ఓటిపి ద్వారా వివరాలను ధృవీకరించి, అవసరమైన పత్రాలను జతచేసి ఫారాన్ని పూర్తి చేసి తీలివీకు అందజేయాలి. సమర్పించిన వివరాలను అధికారులు పరిశీలించి, అవసరమైన ప్రక్రియ పూర్తి చేస్తారు. చివరి తేదీ ముగిసిన తర్వాత ఫారాల స్వీకరణకు అవకాశం ఉండకపోవచ్చని అధికారులు తెలిపారు. అందువల్ల గాలివీడు మండలంలోని ప్రతి అర్హత కలిగిన ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని రేపటిలోగా తమ ఎన్యుమరేషన్ ఫారాన్ని బూత్ లెవల్ ఆఫీసర్‌వద్ద సమర్పించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## రాజంపేట జోనల్ ఇన్చార్జ సత్యతో జగన్ రాజు భేటీ



రాజంపేట, జూలై 13 ప్రభాతవార్త:
తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ దామచెర్ల సత్యాను రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్‌రాజు కలిశారు. సోమవారం తిరుపతి లో వెంకట పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ నేటి సందర్భంగా జగన్మోహన్ రాజు అక్కడికి వెళ్లి సత్యను కలిశారు. రాజపేట అసెంబ్లీ సెగ్మెంట్లో పార్టీ పరిస్థితులను వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ వ్యూహంపై మాట్లాడారు. ఈ సందర్భంగా దామచర్ల సత్యాను జగన్మోహన్ రాజు సన్మానించారు. జగన్ మోహన్ రాజు తో పాటు సత్యాను రాజంపేట టిడిపి సీనియర్ నేత ఇడిమడకల కుమార్ కూడా కలిశారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఏఎంఓ నదీర్ షావలి



సంబేపల్లి జూలై 13 ప్రభాతవార్త
సాంబేపల్లిలోని పీఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్ను ఏఎంఓ శ్రీ నదీర్ షావలి సోమవారం సందర్శించారు. పాఠశాలలోని కెమిస్ట్రీ ల్యాబ్, బయాలజీ ల్యాబ్, తరగతి గదులు, ల్యాబ్, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వారి అభ్యాస స్థాయి, పాఠశాల వాతావరణం, అందుతున్న విద్యా సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు ఆయన, ఉపాధ్యాయులు నిబద్ధతతో బోధన నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ముఖ్యంగా, పదో తరగతి విద్యార్థులు సాధించిన అద్భుతమైన ఫలితాలు పాఠశాల ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, బోధన విధానంపై ప్రశంసలు వ్యక్తం చేశారు. అయితే, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తగినన్ని తరగతి గదులు లేకపోవడం గమనించిన ఆయన, భవిష్యత్తులో అదనపు గదుల నిర్మాణం అవసరమని సూచించారు. అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా పాఠశాల మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 67 ఫిర్యాదులు



**మదనపల్లెక్రైం, జూలై 13 ప్రభాతవార్త.**

మదనపల్లె పట్టణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ డే) కార్యక్రమానికి 67 ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. ఫిర్యాదులను స్వయంగా పాల్గొని ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల సమస్యలను పరిశీలించారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులలో అత్యధికంగా భూ వివాదాలకు సంబంధించి 26, ఆర్థిక సమస్యలు 14, పరిపాలన పరమైనవి 14, కుటుంబ వివాదాలు 5, ఇంకా మోసాలు, న్యూసెన్స్, సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ముఖ్యంగా పుంగనూరు మండలం చంద్రమాకులపల్లి పంచాయతీ కృష్ణాపురం చెందిన కొందరు ప్రజలు తమన గ్రామంలోకి రానివ్వలేదంటూ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. గ్రామంలో జరిగిన ఓ హత్యకు సంబంధించిన నిందితుడి కుటుంబ సభ్యులు, బంధువులైన తమను గ్రామంలో రాకుండా అడ్డుకుంటున్నారని, ఫిర్యాదు చేశారు. కేసులో సంబంధంలేని వారిని కూడా గ్రామంలోకి రానీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా ఎస్పీ పుంగనూరు సిఐతో మాట్లాడి గ్రామంలోకి వెళ్లి ఏర్పాట్లు చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భూకబ్జాలు, వడ్డీ వ్యాపారుల వేధింపులు, రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలపై తక్షణమే విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి పోలీసు అధికారులను ఆదేశించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం వహించినా, కాలయాపన చేసినా ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించారు. ఈ రోజు అందిన అన్ని ఫిర్యాదులపై దర్యాప్తును వేగవంతం చేసి, వాటికి సంబంధించిన సమగ్ర నివేదికలను వెంటనే జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి (హెడ్‌క్వార్టర్స్) పంపాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## భక్తులతో క్రిక్కిరిసిన శివాలయాలు



**రాజంపేట జూలై 13 ప్రభాతవార్త**

పరమేశ్వరుని జన్మ నక్షత్రం ఆరుద్ర కావడం, మాస శివరాత్రి, ఇక ముఖ్యంగా సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో కిక్కిరిసాయి. రాజంపేట మండలం హత్యరాలలో సోమవారం ఆరుద్ర నక్షత్రం, చతుర్దశి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. రుద్రాభిషేకం నిర్వహించారు. త్రేతేశ్వరుడు అభిషేకాలు చేశారు. ప్రత్యేకంగా అలంకరించారు. రాజంపేట లోని శివాలయంలో వేలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు దాతల సహకారంతో హత్యరాల ఆలయ మాజీ చైర్మన్ పూల నరసింహులు ప్రసాద వితరణ చేశారు.

## భూములు కోల్పోయిన రైతులతో ముఖాముఖి

### రైతులకు అందరికీ న్యాయం చేస్తాం

### జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

**జమ్మలమడుగు, జూలై 13, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం చిన్నకొమెర్లలోని దాల్మియా సిమెంట్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, యువ నాయకులు భూపేష్‌రెడ్డిలతో కలిసి సమీపంలోని దుగ్గనపల్లె ఆలయం వద్ద ప్లాంట్ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులు, ప్రభావిత గ్రామ రైతులతో ముఖాముఖి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి మాట్లాడారు. దాల్మియా ప్రభావిత గ్రామాల రైతులకు హామీల మేరకు అందాల్సిన పరిహారం, పునరావాస, పరిహారం, ఉపాధి అవకాశాలు, సీఎస్ఆర్ నిధుల ద్వారా చేయాల్సిన అభివృద్ధి, లోకల్ అభివృద్ధి నిధుల ద్వారా చేపట్టాల్సిన చర్యలపై రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శిరీష, రెవెన్యూ అధికారులు, 11 గ్రామాల ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి మృతి

**బ్రహ్మంగారిమఠం జూలై 13, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లి పంచాయితీ లో మద్దిరెడ్డిపల్లె గ్రామంలో ఓ రైతుకు చెందిన బోరులో విద్యుత్ మోటారు కాలిపోవడంతో మోటార్ ను వెలికితీస్తుండగా పైన ఉన్న విద్యుత్ తీగలు తగిలి మెకానికల్ రమణయ్య అక్కడికక్కడే మృతి చెందాడు, నాగేశ్వర్ రెడ్డికి కరెంట్ షాక్ సోకి పడిపోవడంతో మెరుగైన వైద్యం కోసం కడప కు తీసుకెళ్లారు. మృతి చెందిన రమణయ్య యాదవ్ వృత్తిరీత్యా బోర్ మెకానిక్‌గా పేసలనాగేశ్వర్ రెడ్డి వద్ద రైతులకు సంబంధించిన కాలిపోయిన, మోటార్‌లను తీయడం మరలా బిగించే పనులు చేసేవారు.ఇందులో భాగంగా మద్దిరెడ్డిపల్లెలో ఒక రైతు బోరులో మోటారు చెడిపోవడంతో దానిని పైకి తీసేందుకు సోమవారం తెల్లవారుజామున రమణయ్య వెళ్లినట్లు తెలిపారు.ఆ సమయంలో పైనున్న హైటెన్షన్ విద్యుత్ లైన్ తీగలు బోరు ట్రాక్టర్ కు తగిలింది.దీంతో రమణయ్యకు విద్యుత్ ప్రవహించి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలియజేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.రమణయ్య మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

## భక్తులకు ఉచితంగా చొక్కాల పంపిణీ



**బ్రహ్మంగారిమఠం జూలై 13, ప్రభాతవార్త :**

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో సోమవారం భక్తులకు ఉచితంగా చొక్కాలు (షర్టులు) మఠాధిపతి శ్రీ వీర దర్మజ వెంకటాద్రి స్వామి తమ్ముడు దత్తాత్రేయ స్వామి చేతుల మీదుగా పోరుమామిళ్లకు చెందిన తిరుపతిరావు మరియు ప్రొద్దుటూరులోని వెంకట జ్యోతి హ్యాండ్లూమ్స్ వారి ఆధ్వర్యంలో మఠానికి విచ్చేసిన భక్తులకు చొక్కాలను ఉచితంగా అందజేసి పంపిణీ చేశారు.దాతల సేవాభావాన్ని మఠం ప్రతినిధులు అభినందిస్తూ, భక్తులకు వస్త్రదానం చేయడం గొప్ప పుణ్యకార్యమని దత్తాత్రేయ స్వామి అన్నారు.కార్యక్రమంలో మఠం సిబ్బంది, భక్తులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాల నిఘా నీడలో లింగాల

**పులివెందుల, జూలై 13 , ప్రభాత వార్త :**

వైఎస్సార్ కడప జిల్లా లింగాల మండలంలో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడానికి పోలీస్ శాఖ డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ అసాంఘిక శక్తుల కదలికలతో పాటు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై నిరంతర పర్యవేక్షణ చేపట్టారు.డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించిన ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఈచలానాలు విధించనున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ నిఘా వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా లింగాల ఎస్ఐ జగదీశ్వర రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. అలాగే ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలు గమనించిన వెంటనే డయల్ 112 ద్వారా పోలీసు లకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

# డీఈఈసెట్2026 వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం

### డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి

**రాయచోటి జులై 13 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (తిశి దీనినిదినిగి2026)లో అర్హత సాధించిన అభ్యర్థులు ప్రభుత్వ మరియు ప్రైవేట్ డి.ఎల్.ఎడ్. కళాశాలల్లో ప్రవేశాల కోసం 14072026 నుండి 18 072026 వరకు వెబ్ ఆధారిత ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించినట్లు రాయచోటి డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం డైట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అభ్యర్థులు నమోదు చేసిన వెబ్ ఆప్షన్ల ఆధారంగా 2007 2026 నుండి 23.07.2026 వరకు సీట్ల కేటాయింపుప్రక్రియ నిర్వహించబడుతుందని చెప్పారు.సీట్లు కేటాయించబడిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుండి తాత్కాలిక ప్రవేశ పత్రం డౌన్‌లోడ్ చేసుకొని, 24072026 నుండి 29072026 వరకు సంబంధిత ప్రభుత్వ డైట్ (దీ।నిగి) కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరై ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని సూచించారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం తుది ప్రవేశ పత్రం జారీ చేయబడుతుందన్నారు.డి.ఎల్.ఎడ్. మొదటి సంవత్సరం తరగతులు 30



072026 నుండి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అర్హత సాధించిన అభ్యర్థులందరూ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకొని, సర్టిఫికెట్ల పరిశీలనకు తప్పనిసరిగా హాజరై, తమకు కేటాయించిన కళాశాలలో గడువులోగా ప్రవేశం పొందాలని ఆయన సూచించారు. ఈసమావేశలో డైట్ అధ్యాపకులు మార్ల బాబుల్ రెడ్డి, గిరిబాబు యాదవ్, తిరుపతి శ్రీనివాస్, మహమ్మద్ ఇలియాస్, కలీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## దాల్మియా సిమెంట్ ప్లాంట్ పరిశీలన



**జమ్మలమడుగు, జులై 13, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం చిన్నకొమెర్లలోని దాల్మియా సిమెంట్ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిలు సోమవారం పరిశీలించారు. రూ.3,478 కోట్లతో చేపట్టే దాల్మియా ప్లాంట్ లైన్-2 విస్తరణ పనులను చేపట్టే ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌లతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. 15న రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి నైపుణ్యాభివృద్ధి శాఖామంత్రి నారా లోకేష్ లైన్-2 విస్తరణ ప్రాజెక్టు పనులకు శంకుస్తాపన చేయనున్న నేపథ్యంలో మంత్రి పర్యవన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. మంత్రి నారా లోకేష్ భూమి పూజ, శంకుస్థాపన చేయనున్న ప్రాంతాలు, సమావేశాలు, ఎక్స్‌పీరియన్స్ జోన్, మంత్రి, వీఐపీలు బస చేసే గ్రీన్ రూమ్స్, తాత్కాలిక, రీఫ్రెష్‌మెంట్స్, డైనింగ్ హాలు ఏర్పాట్ల పనులను పరిశీలించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యుత్తు, ఫైర్, మెడికల్, ఆర్‌డబ్ల్యూఎస్, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు భూపేష్‌రెడ్డి, దాల్మియా ప్లాంట్ హెడ్ అర్బన్ కుమార్ పరేక్, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేలు ఆర్డీవోలు శిరీష, చిన్నయ్య, చంద్రమోహన్, సబ్ కలెక్టర్ జాన్ ఇర్విన్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కాలనీల సమస్యలు పరిష్కరించాలని టీడీపీ ఇంచార్జ్‌కు వినతి



**బద్వేలు, జూలై 13, ప్రభాతవార్త**

బద్వేలు నియోజకవర్గ టీడీపీ నూతన ఇంచార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని శనివారం పార్టీ బృందం కలిసి శాలువా కప్పి, బొకే ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పేదలు నివసిస్తున్న భగత్ సింగ్ నగర్, మార్తమ నగర్, గౌరీ శంకర్ నగర్, ఇన్సాఫ్ నగర్, జంగాల కాలనీ, రిక్షా కాలనీ, సుందరయ్య కాలనీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. సీసీ రోడ్లు, ఇంటి పన్నులు, ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, విద్యుత్ స్తంభాలు, వైర్లు, వ్యక్తిగత మీటర్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్.చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యుడు కె.జకరయ్య, ఏరియా కమిటీ సభ్యులు ఎం.విజయరావు, కె.బాబు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

### ఏడీ నరసింహారెడ్డి



**పెండ్లిమర్రి, జులై 13, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి మండలంలోని వెల్లటూరు, పెండ్లిమర్రి ఎరువుల మందుల దుకాణాలను సోమవారం ఏడీఏ నరసింహారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఎరువుల అధిక రేట్లకు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు అందుబాటులో ఉండే ఎరువులను పంపిణీ చేయాలన్నారు. దుకాణాలలో రికార్డులు తప్పనిసరి ఉండాలన్నారు. లైసెన్సు లేని దుకాణాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏవో అరవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీలు దౌర్జన్యాలతోనే కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన

### మాజీ ఎమ్మెల్యే వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి



**ప్రొద్దుటూరు, జూలై 13, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి కేవలం దోపిడీలు దౌర్జన్యాలతోనే రెండేళ్ల పాలన ముగించిందని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక రామేశ్వరంలోని మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కూటమి ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. అంతేగాకుండా రాష్ట్రవ్యాప్తంగా దోపిడీలు దౌర్జన్యాలు తోనే రెండేళ్ల పాలన పూర్తి చేసిందన్నారు. అందులో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అసాంఘిక కార్యక్రమాలు ఇసుక దోపిడి, టెండర్లులో పాల్గొనకుండా దౌర్జన్యాలు లాంటి అరాచకాలు చేస్తున్నారని విమర్శించారు. మైదుకూరు రోడ్డు పొట్టిపాడు రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపించి నాచిరకంగా నిర్మాణాలు చేపట్టారని అది ప్రజలకు వివరించే ప్రయత్నంలో మాపై దాడికి ప్రయత్నించడం సమంజసం కాదన్నారు. ఇటీవల తనపై మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించిన రాచమల్లు, వ్యక్తిగత విమర్శలు, అనుచిత భాష ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. వయసును గౌరవిస్తూ తాను సంయమనంతో స్పందిస్తున్నానని పేర్కొన్నారు. ప్రజలు గత 2 సంవత్సరాలుగా నియోజక వర్గంలో అధికార పార్టీ నాయకుల తీరును గమనించి సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

## డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి కలిసిన జనసేన నాయకులు



**బద్వేల్ అర్బన్ జూలై 13 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ నూతన ఇంచార్జ్ డిసిసి బ్యాంక్ చైర్మన్ శ్రీ సూర్యనారాయణ రెడ్డి వారి నివాసం వద్ద జనసేన పార్టీ నాయకులు సివిల్ సప్లై డిపార్ట్మెంట్ రాష్ట్రస్థాయి విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ శ్రీ తుడుమెళ్ళ మురళీకృష్ణ మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి కలవడం జరిగినది.

ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బద్వేల్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఏఎంసి డైరెక్టర్ చిన్ని సుబ్బారావు సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి కోటపాటి వెంకటేష్ బాల నరసింహులు మరియు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య శ్రీకాంత్ రెడ్డి లక్ష్మీనారాయణ నారాయణస్వామి రమణ యాదవ్ బోలా వెంకట్ గాజుల వంశీ దద్దం నాగార్జున బి శ్రీనివాస్ తోట బాలచంద్రుడు తుడిమెల్ల సురేంద్ర తోట రాము శ్రీకాంత్ పోలు సుధాకర్ సింగంశెట్టి సుధీర్ సి వెంకటేష్ తదితరులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెల్పడం జరిగినది .

## పాఠశాలను విజిట్ మగ్ర శిక్ష జిల్లా మానిటరింగ్ అధికారి



**సుండుపల్లె, జూలై 13,ప్రభాతవార్త :**


మండల పరిధిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా మానిటరింగ్ అధికారి నాదిర్నవలి. ఈ సందర్భంగా పీఎం శ్రీ పాఠశాల యొక్క పనితీరును సమగ్రంగా పరిశీలించడం జరిగింది.ఇందులో భాగంగా ప్రత్యక్షంగా విద్యార్థులతో చర్చించి విద్యా ప్రగతి మరియు విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు విద్యార్థుల యొక్క అభ్యసన స్థాయిలను పరిశీలించి, అలాగే ఉపాధ్యాయుల బోధన కూడా పరిశీలించి వారు తయారు చేసిన టిఎల్ఎం ను కూడా నిశితంగా పరిశీలించి అభినందించారు. అలాగే పాఠశాలలో జరుగుతున్న డిజిటల్ బోధన పై కూడా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి షకీరా బేగం మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పూజ స్కూలు విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయం చేయండి

### - రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్‌రెడ్డి

**ప్రొద్దుటూరు క్రైం, జులై 13, ప్రభాతవార్త:**

పూజలు స్కూలు నందు వివిధ విద్యా సంవత్సరాలలో ఆర్టీఈ విద్యాహక్కు చట్టం కింద అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ఇప్పుడు పూజ స్కూలు తరగతులు జరగకపోవడం వలన స్కూలు వెళ్లే పరిస్థితి లేదని అందువల్ల తమ అడ్మిషన్లు వేరే స్కూళ్లకు బదలాయించి ఆర్టీఈ విద్యాహక్కు చట్టం వర్తించేలా చూడాలని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్‌రెడ్డి ఎమ్మార్వోకు, పీజీఆర్ఎస్ ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా అలాగే స్థానిక డిప్యూటీ డీఈవో శివప్రసాద్‌కు విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవోతో ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఈ విషయంపై ఇంతకు మునుపే ఎంఈవోకు విన్నవించామని ఇదే విషయంపై కలెక్టరుకు విన్నవిస్తే వారు ఆ విషయాన్ని డీఈవోకు పంపించారని కానీ డీఈవోకు కింది స్థాయి అధికారులు తప్పుడు నివేదికల వల్ల స్కూలు ఇంకా మనుగడలో ఉంది అనే సమాచారం ఇచ్చాని క్లాసులు జరుగుతున్నాయని చెప్పారని అందువలన డీఈవో అంతా సవ్యంగానే ఉన్నట్లు కలెక్టరుకు నివేదిక పంపించారని ఈ విషయాన్ని డిప్యూటీ డీఈవో స్పందించి తక్షణం డీఈవోకు సరైన నివేదిక పంపించి స్కూలు జరగడం లేదనే విషయాన్ని తెలపాలని తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వారి స్కూలు ప్రవేశాలను ఇతర స్కూళ్లకు



బదలాయింపు చేసి ఆర్టీఈ చట్టాన్ని అమలు పరిచేలా చూడాలని బాధ్యత విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ప్రతాప్‌రెడ్డి విన్నవించారు. అదే సమయంలో డాడీ హోం మరియు రాజారెడ్డి ఫౌండేషన్ నందు ఉన్న అనాథ విద్యార్థినీ విద్యార్థులను ప్రభుత్వం పరామర్శించి సరైన సౌకర్యాలు అందుతున్నాయో లేదో చూడాలని అక్కడ ఉన్న పిల్లలు తిండి లేక అలమటిస్తున్న విషయం ప్రజా సంఘాల దృష్టికి వచ్చిందని, స్థానక గ్రామాల ప్రజలు బియ్యాన్ని ఇస్తూ ఉన్నట్లు తమకు సమాచారం ఉందని ఇది నిజమో కాదో నిర్ధారణ చేసి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.























